**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది :09-10-2018.**

# <u>తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలు చేసే పాత నేరస్థుడు అరెస్ట్</u>

## *అతని వద్ధ నుండి రూ.1. 50 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.09.10.2018న భవానీపురం పోలీసులకు అందిన సమాచారం మేరకు గొల్లపూడి వై జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడైన భుదటి లక్ష్మారెడ్డి (31) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మరియు గుంటూరు జిల్లా మంగళగిరి టౌన్‌లో ఇళ్ళ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి ఇతని వద్ద నుండి 4 కేసుల్లో 64 గ్రాముల బంగారం మరియు రూ. 10,000/-ల నగదు మొత్తం సుమారు రూ. 1.50 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ గొల్లపూడి ప్రాంతానికి చెందిన భుదటి లక్ష్మారెడ్డి గతంలో కొంత కాలం లారీ డ్రైవర్‌గా పని చేసి మానేశాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడి అందినకాడికల్లా అప్పులు చేసిన లక్ష్మారెడ్డి సులబంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయడానికి దొంగతనాలను మార్గంగా ఎంచుకుని 2009వ సంవత్సరం నుండి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. నిందితుడు ముందుగా తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా గమనించి నేరం చేసే ప్రదేశానికి చేరుకుంటాడు. చుట్టు ప్రక్కల జనసంచారాన్ని గమనించి అనుమానం రాకుండా నేరం చేసి, అక్కడి నుండి సాధరణ వ్యక్తిలా జనంలో కలసిపోయి అక్కడి నుండి జారుకోవడంలో లక్ష్మారెడ్డి నేర్పరి. గతంలో ఇతనిపై విజయవాడ నగరంతో పాటు కృష్ణా, గుంటూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో పలు పోలీస్‌స్టేషన్‌లలో దొంగతనం కేసులు నమోదు కాగా ఆయా కేసులకు సంబంధించి విజయవాడ, గన్నవరం, నూజివీడు, నందిగామ మరియు రాజమండ్రి జైళ్ళకు వెళ్ళడం కూడా జరిగింది. పలు మార్లు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన లక్ష్మారెడ్డి తన పాత నేరప్రవృత్తిని వదలకుండా తిరిగి దొంగతనాలు చేసేవాడు. ఇప్పటి వరకు నిందితుడిపై వివిధ పోలీస్‌స్టేషన్‌లలో 10కి పైగా కేసులు నమోదై ఉన్నాయి. ప్రస్తుతం విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు కృష్ణాజిల్లా గుడివాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు గుంటూరు జిల్లా మంగళగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం 4 ఇళ్ళలో లక్ష్మారెడ్డి దొంగతనాలు చేశాడు.

ఈ నేపథ్యంలో లక్ష్మారెడ్డి గురించి లక్ష్మారెడ్డి గురించి కదలికల గురించి సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు ఇతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 64 గ్రాముల బంగారం, రూ. 10,000/-ల నగదు మొత్తం కలిపి సుమారు రూ. 1.50 లక్షల విలువైన చోరీసొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --